క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని 26వ వార్డు పరిధిలోని బాలాజీవాడకు చెందిన దాసూరి సునీత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం కాలనీవాసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలను ఆర్థికసాయంగా అందించారు. ఇందులో లక్కాకుల నరహరి, ఆకుల రామకృష్ణ, గంధం సుధాకర్, సాదం ఆనంద్ తదితరులు ఉన్నారు.

పుస్తకపఠనం అలవర్చుకోవాలి



పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

లక్ష్మణచాంద: విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకొని జ్ఞానవంతులుగా తయారు కావాలని ఎంఈవో అశోక్‌వర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని రాచాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఎంఈవో ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌ఎం దిలీప్, రూమ్ టు రీడ్ మండల కోఆర్డినేటర్ గోవర్ధన్‌నాయుడు, లక్ష్మణచాంద జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం రాజునాయక్, అశోక్‌కుమార్, కాంప్లెక్స్ సీఆర్పీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు తనిఖీ

తానూరు: సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో నరేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఝరి(బి), వడ్‌ఝరి(బి), ఝరి(బి)తండా గ్రామాల్లోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు చదవడం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఝరి(బి) పాఠశాలలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులు భోజన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నర్సాపూర్(జి): రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏవో రాంచందర్ నాయక్ హెచ్చరించారు. మండలంలోని చాక్‌పల్లిలోని ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు.

ఎయిడ్స్‌పై అవగాహన

లక్ష్మణచాంద: ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలని ఖానాపూర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఐసీటీసీ కౌన్సిలర్ రాంచందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. మస్కూరి రాజేశ్వర్, అధ్యాపకులు రాజేశ్వర్, ఎస్.భోజన్న, కె.సుదర్శన్, డి.రవీందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఖానాపూర్: ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో ట్రైబల్ మీట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఖానాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి భీంరావు (ఏడో తరగతి) బంగారు పతకం సాధించాడు. అండర్-14 విభాగంలో చెస్‌పోటీల్లో విజయం సాధించడంపై శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు శాలువాతో విద్యార్థిని సన్మానించారు. హెచ్‌ఎం గఫార్, వార్డెన్ బలరాం, పీఈటీ సరిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాశెట్టివార్‌కు నివాళి

భైంసాటౌన్: భైంసా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు దిగంబర్ మాశెట్టివార్ సేవలు చిరస్మరణీయమని బీజేపీ నాయకుడు వి.సత్యనారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో వారి నివాసంలో మాశెట్టివార్ కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే, పులేనగర్‌లోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో దిగంబర్ మాశెట్టివార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రచారం

ముధోల్: మండలకేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం సీపీఎస్ ఉద్యోగుల తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేయనున్న కృష్ణారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీఎస్ ఆకాంక్షలను ఓటు ద్వారా చాటుదామని పేర్కొన్నారు. ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో బరిలో ఉంటానని.. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని డాక్టర్స్‌లేన్‌లో..



శివాజీచౌక్‌లో ప్రధాన రహదారి పక్కన..



ఆకట్టుకుంటున్న చిన్నారుల టోపీలు

వెచ్చని నేస్తాలు వచ్చేశాయ్..

శీతాకాలం షురువైంది.. మంచు దుప్పటి కప్పేస్తుండటంతో ఉదయం తొమ్మిది గంటలైనా జనం ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్ల పక్కన మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల వ్యాపారులు ఉన్నిదుస్తుల దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రజలు సైతం చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, రగ్గులు, శాలువాలు కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. చిన్నారుల కోసం ప్రత్యేకంగా మంకీ క్యాపులు, టోపీలు అందుబాటులో ఉన్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



దుకాణం వద్ద కొనుగోలుదారుల సందడి



వివిధ డిజైన్లలో ఉలన్ స్వెట్టర్లు

విద్యార్థులకు వైద్యపరీక్షలు

దిలావర్‌పూర్: వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని దిలావర్‌పూర్ పీహెచ్‌సీ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ వాసవి అన్నారు. మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహంలో శుక్రవారం వైద్యపరీక్షలు చేసి పలువురికి మందులు అందించారు. ఆహారపు అలవాట్లు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీహెచ్‌వో రాజేశ్వర్, ఆశాలు జె.శోభ, లక్ష్మి, పుష్ప, వార్డెన్ ప్రశాంత్ పాల్గొన్నారు.

10న రైతు విగ్రహావిష్కరణ

ఖానాపూర్: పట్టణంలోని ప్రధాన రహదారిపై 10న నిర్వహించే రైతు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తిమ్మాపూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కడుకుంట్ల రవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంఘభవనంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ మంత్రి జోగు రామన్న హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బీసీ రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేశ్, కోశాధికారి సిరిపురం నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి దొనికెని దయానంద్, సలహాదారులు ఉన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం ధ్యేయం

కడెం: ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంబారిపేట్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశ్, మాజీ మండలాధ్యక్షుడు గొళ్ల వెంకటేశ్, శ్రీనివాస్, మహేశ్, రమేశ్, భూషణ్, చంద్రశేఖర్, శంకర్, బొడ్డు గంగన్న, లచ్చన్న, రాజు తదితరులున్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమఫలాలు..

ఖానాపూర్: సీఎం రేవంత్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. అంతకుముందు రాజురాలోని శ్రీ శివపంచాయతన శివ మార్కండేయ ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు చిన్నం సత్యం, దయానంద్, నిమ్మల రమేశ్, కావలి సంతోష్, షబ్బీర్‌పాషా తదితరులు ఉన్నారు.



కడెం : అంబారిపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జరిమానా చెల్లించి..అండగా నిలిచి

కడెం: వారంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు..చీపుర్లు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వారు అటవీ ప్రాంతం నుంచి వెదురు కర్రలు తీసుకొచ్చారని అటవీ అధికారులు జరిమానా విధించారు. దీనస్థితిలో ఉన్న వారికి జరిమానా డబ్బులు అందించి.. అండగా నిలిచారు అదే గ్రామానికి చెందిన రాజేశ్వర్. కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన చిన్న ఆశన్న, నాగిళ్ల చిరంజీవి, నాగిళ్ల అంజన్న ఇటీవల కులవృత్తి కోసం అటవీ ప్రాంతం నుంచి బూజు చీపురు కర్రల కోసం చిన్నసైజు వెదురు బొంగులు తీసుకొస్తుండగా అటవీ అధికారులు అడ్డుకున్నారు. ద్విచక్ర వాహనాలను రేంజ్ కార్యాలయానికి తరలించి.. ముగ్గురికి రూ.ఆరువేల చొప్పున రూ.18192 జరిమానా విధించారు. వారిది పేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన కె.రాజేశ్వర్ శుక్రవారం అటవీశాఖకు జరిమానా చెల్లించారు. వారి వాహనాలను తీసుకెళ్లారు.



అటవీ అధికారికి జరిమానా చెల్లిస్తున్న రాజేశ్వర్

ఓటరుగా నమోదు చేయించుకోవాలి

తానూరు: మండల కేంద్రంలో శుక్రవారం ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ లింగం మూర్తి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండినవారితోపాటు 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండేవారు ఈనెల 28లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. 9,10 తేదీల్లో గ్రామాల్లో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని.. బీఎల్‌వోల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఆర్‌ఐ మోహన్‌సింగ్, హెచ్‌ఎం సాయిబాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

అబుల్ కలాం జయంతి ఉత్సవాలు

నిర్మల్‌రూరల్: తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 జయంతి ఉత్సవాలను శుక్రవారం జిల్లా కేంద్రంలో కలాం గుణం ఎడ్యుకేషనల్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ బిన్ అలీ, షేక్ ఇంతియాజ్ మాట్లాడుతూ ఈనెల 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చౌరస్తాలో క్లాక్ టవర్ వద్ద నిర్వహించే జిల్లాస్థాయి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సయ్యద్ అబ్రారుల్ హసన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు షకీల్ అహ్మద్, మొహమ్మద్ జుబేర్ హుస్సేన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

'గ్రామస్థాయి నుంచే ఉద్యమం'

లక్ష్మణచాంద: గ్రామస్థాయి నుంచే బీసీ, ఎస్సీ, ఎస్టీల ప్రాథమిక హక్కుల సాధనకు ధర్మసమాజ్ పార్టీ ఉద్యమాన్ని రూపొందించిందని ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 3న నిర్వహించిన పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనంలో ధర్మసమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ 15 వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల, వైద్యకేంద్రాలను పార్టీ మండల కమిటీ సందర్శించి ప్రభుత్వాల పనితీరును ప్రజలకు వివరిస్తామని హెచ్చరించారు. సొన్న భూమేశ్, కూనింటి ప్రవీణ్, శ్రీనివాస్ మహరాజ్, కుందూరు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌చైన్‌గేట్: మరమ్మతుల నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రికల్చర్ మార్కెట్ ఏరియా, మోచిగల్లీ, బుధవారపేట్, గాంధీచౌక్, కబూతర్ కమాన్, బంగల్‌పేట్, నాయుడువాడ, బోయవాడ, రామ్‌రావుబాగ్, సాయిబాబా ఆలయం, విశ్వనాథ్‌పేట్, వైఎస్సార్ కాలనీ, గాజులపేట్ డాక్టర్స్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. ప్రజలు సహకరించాలని కోరారు.

లక్ష్మణచాంద: చింతల్‌చాంద స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఖానాపూర్: ఖానాపూర్, సుర్జాపూర్, ఎక్బాల్‌పూర్, మస్కాపూర్, బాదనకుర్తి, వెంకటాపూర్, మేడంపల్లి గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాంసింగ్ తెలిపారు.

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్, దస్తురాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తుమ్మల శ్రీనివాస్ తెలిపారు.

భైంసాటౌన్: పట్టణంలోని నిర్మల్‌రోడ్డు, రాహుల్‌నగర్, సంతోషిమాత నగర్, రాజీవ్‌నగర్, మోమినాం గల్లి, బస్టాండ్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పట్టణ ఏఈ మోహన్ పేర్కొన్నారు. దేగాం సబ్‌స్టేషన్ పరిధిలోనూ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సారంగపూర్: మండలకేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ కేక్ కట్ చేశారు. స్వర్ణలోని ప్రాథమిక, ఉన్నత, ఆశ్రమ, ఉర్దూ మీడియం పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ శంకర్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్, సుభాశ్‌రెడ్డి, ముత్యంరెడ్డి, నాయకులు మారుతి తదితరులు ఉన్నారు.

సోన్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అరటిపండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గడ్డం స్వామి,పెద్ద లక్ష్మణ్,గంగాధర్,అంబేకర్ ప్రసాద్, గంగాదాస్, మోహినొద్దీన్, లింగన్న, కాంతయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రసూతి ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, మైనార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అజహర్ హుస్సేన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జునైద్ మెమన్, కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా, దేవరకోట చైర్మన్ శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు అయ్యన్నగారి పోశెట్టి, నేరల సాయి, ఖిజర్, కొంతం గణేశ్, అడప శ్రీకాంత్ పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని శ్రీ దేవరకోట దేవస్థానంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

ముధోల్: మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి రావుల రామ్‌నాథ్, కిషన్‌పటేల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, పతంగి కిషన్, రావుల శ్రీనివాస్, అజీజ్‌ఖాన్, నాగేష్, ఇమ్రాన్‌ఖాన్, నజీమ్ తదితరులున్నారు.



భైంసాలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్

భైంసాలో..

భైంసాటౌన్: పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో మాజీ ఎమ్మెల్యే బి.నారాయణ్‌రావు పటేల్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ కేక్ కట్ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, ఓంప్రకాశ్ లడ్డా, పట్టణాధ్యక్షుడు షాహిద్, రాంచందర్ రెడ్డి, సాహెబ్‌రావు, తదితరులున్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. సుధీర్‌రెడ్డి, కపిల్, భుజంగ్‌రావు ఉన్నారు.

బాసర: మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు మమ్మయి రమేశ్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. సీఎం ఆయురారోగ్యాలతో ఉండాలని సరస్వతి అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, నిర్మల్ ఏఎంసీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, నాయకులు రవి, సురేశ్, అజ్గర్, లింగన్న, దినేశ్ ఉన్నారు.



సోన్ ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కుభీర్‌లో వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుభీర్: మండల కేంద్రంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు బంక బాబు, వివేక్, బషీర్, కె.హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, రామడుగు రమేశ్‌రావు, రంజిత్, రాజేశం, నాగరాజు, గోపి, శ్రీనివాస్, రాజన్న తదితరులున్నారు.

కుంటాల: మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం జన్మదిన వేడుకల్లో జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, జుట్టు మహేందర్, డి.వెంకటేశ్, రాకేశ్, సబ్బిడి గజేందర్, ఫహీంఖాన్, సంతోష్, రమేశ్, రవి పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే విజయవంతం చేయాలి

నిర్మల్‌టౌన్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సర్వేపై కౌన్సిల్ పాలకవర్గానికి అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలోని ఒక్క ఇంటిని కూడా వదిలిపెట్టకుండా సర్వే చేయాలని చైర్మన్ పేర్కొన్నారు. ఇందులో కమిషనర్ ఖామర్ అహ్మద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లిలో నిర్వహిస్తున్న సర్వేను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి అంజిప్రసాద్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు.

సోన్: మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో ఇంటింటికీ స్టిక్కర్లు అతికించే ప్రక్రియ ముగిసిందని ఎంపీఓ ఖలీల్ హైమద్ శుక్రవారం తెలిపారు. మండలంలో 9,183 కుటుంబాలున్నట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మణ్, ఎన్యూమరేటర్లు, సర్వే సిబ్బంది తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్, వడ్యాల్ గ్రామాల్లో చేపడుతున్న సర్వేను మండల ప్రత్యేకాధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ అంబాజీ పరిశీలించారు. ఎంపీవో అమీర్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఎఫ్ఏ శ్రీనివాస్ ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి, వట్టోలి, కన్కపూర్, జోహర్‌పూర్, అబ్దుల్లాపూర్ గ్రామాల్లో సర్వేను ఎంపీడీవో వెంకటరమేశ్ పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి తప్పుల్లేకుండా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అనుమానాలుంటే ఏఎస్‌వోను అడిగి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్వే అధికారులు సురేశ్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని దేగాంలో కుటుంబ సర్వేను ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. వారి వెంట రాజ్‌కుమార్, ఎన్యూమరేటర్లు తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో సర్వేను ఎంపీవో ఎంఏ రహీంఖాన్ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తానూరులో..

తానూరు: గ్రామాల్లోని ప్రజలు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్.. సిబ్బందికి సూచించారు. శుక్రవారం తానూరులో పారిశుధ్య పనులు పరిశీలించి మాట్లాడారు. వందశాతం ఇంటి పన్నులను వసులు చేయాలని పంచాయతీ కార్యదర్శి జలంసింగ్‌ను ఆదేశించారు. కొనసాగుతున్న సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. వారి వెంట ఎంపీడీవో అబ్దుల్ సమద్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్



సోన్‌లో స్టిక్కర్ అతికిస్తున్న అధికారులు

సంక్షిప్త వార్తలు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ముధోల్: మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ నుంచి గాంధీచౌక్ వరకు రూ.5లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు గంగారెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు కిషన్‌పటేల్ తదితరులున్నారు.

క్రమబద్ధీకరించాలని వినతి

లక్ష్మణచాంద: కేజీబీవీల్లో ఒప్పంద ప్రాతిపదిక పని చేస్తున్న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సిబ్బంది వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ ఈటెల శ్రీనివాస్‌ను మండలకేంద్రంలో కలిసి విన్నవించారు.

పట్టుదలతో చదువుకోవాలి

కుంటాల: విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని ఎస్సై సీహెచ్.భాస్కరాచారి పేర్కొన్నారు. శుక్రవారం కుంటాల ఉన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడారు. అనంతరం ఆయనను ఉపాధ్యాయులు సన్మానించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం రతన్‌కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, భోజన్న, సాహెబ్‌రావు, లక్ష్మి, ధర్మాజీ, చిన్నారెడ్డి, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కుంటాల: ఈనెల 29న దత్త జయంతిని పురస్కరించుకుని మండలంలోని లింబా(బి)లో ఉన్న శ్రీ దత్తాత్రి ఆలయంలో 108 జంటలతో పూజాది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. హంపి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య, శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించే పూజా కార్యక్రమాల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు.

సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠాపన

కుంటాల: కుంటాల సృజన విద్యానిలయం పాఠశాలలో శుక్రవారం శ్రీ సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. వేదపండితుడు రామచంద్ర రామానుజ జీయర్ (భీమవరం) ఆధ్వర్యంలో సంకల్పం, నిత్యపూజ, మంత్రపుష్పం, అగ్నిప్రతిష్ఠ, హోమం, ఫలాదివాసం, శ్రీనివాసకల్యాణం, మంగళహారతి, తీర్థ ప్రసాదం చేపట్టారు. ప్రిన్సిపాల్ గంగన్న, ఎస్సై భాస్కరాచారి, వైద్యుడు రవి–సృజన, విజయ్–సునంద, అర్చకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

కుంటాల: మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. గురుస్వాములు హరిప్రసాద్, గంగాధర రాజు తదితరులున్నారు.

తానూరు: మండల కేంద్రంలోని విఠలేశ్వరస్వామి ఆలయంలో ఆకాడి పౌర్ణమి నుంచి తెల్లవారుజామున కాగడహారతి నిర్వహిస్తున్నారు. శుక్రవారం భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అఖండ హరినామ సప్తాహం ప్రారంభమైంది. ఉదయం జ్ఞానేశ్వరి పారాయణం, మధ్యాహ్నం గాత భజన, రాత్రి కీర్తనలు కొనసాగుతున్నాయి. వార్‌కరి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.